జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 29 మార్చి 2026 పేజీలు : 14






2 లో..

ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం



సాగర్ డ్యామ్‌ను సందర్శించిన జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ జైన్

2 లో..

## తెలంగాణ బౌద్ధ వారసత్వం

# అద్భుతం

ప్రపంచ శాంతికి బుద్ధుని బోధనలే మార్గం

శ్రీలంక మంత్రి సునీల్ సేన్వి

బుద్ధవనాన్ని సందర్శించిన 21 దేశాల ప్రతినిధులు

2 లో..





శ్రీ నవ భారత్ డిగ్రీ పీజీ కళాశాలలో తేజోత్సవ్ టు కే 2626 ఈ వెంట్



2 లో..

## ప్రత్యేక ప్రజావాణి పిర్యాదులపై

# అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్





**నల్గొండ మార్చి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రత్యేక ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో దివ్యాంగులు, వృద్ధుల నుండి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్దులు, దివ్యాంగులు సోమవారం నిర్వహించే ప్రజావాణి లో ఇబ్బంది పడవద్దని వారికై ప్రతి నెల నాల్గవ శనివారం ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తున్నామని ఇట్టి అవకాశన్ని జిల్లాలోని దివ్యాంగులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం దివ్యాంగులు, వృద్దుల కొరకు నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం లో మొత్తం 74 దరఖాస్తులు వచ్చాయి. ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ నరసింహారావు నేత, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

# సాగర్ డ్యామ్‌ను సందర్శించిన జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ జైన్

## డ్యామ్ భద్రతపై తనిఖీలు

**నాగార్జున సాగర్,మార్చి 28 ప్రజాజ్యోతి**

నాగార్జున సాగర్ ప్రాజెక్టును పరిశీలించినజాతీయ డ్యామ్ భద్రతా సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ జైన్ శనివారం తన బృందంతో కలిసి శనివారం ప్రాజెక్టును సందర్శించారు ఈ సందర్భంగా భాగంగా డ్యామ్ ప్రధాన విద్యుత్ కేంద్రాన్ని,ప్రాజెక్టులోని కీలక విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులతో








కలిసి డ్యామ్ భద్రతా ప్రమాణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అనిల్ కుమార్ జైన్ మాట్లాడుతూ,డ్యామ్ భద్రత విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించకూడదని అధికారులను ఆదేశించారు. డ్యామ్ సేఫ్టీ యాక్ట్ 2021 మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి అధికారులు ఎప్పటికప్పుడు నిర్వహణ పనులను పర్యవేక్షిస్తూ,నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. సందర్శనలో భాగంగా ఎన్.డి.ఎస్.ఏ బృందం ప్రధానంగా పునాది గ్యాలరీలోని డ్రైనేజీ నిర్వహణను సమీక్షించి,నీటి నిల్వ సామర్థ్యంపై చర్చించారు. ఈ తనిఖీల్లో ఎన్.డి.ఎస్.ఏ రీజనల్ డైరెక్టర్ ఆర్,గిరిధర్,డిప్యూటీ డైరెక్టర్ ఆదిత్యనాథ్,నాగార్జున సాగర్ చీఫ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఈ మల్లికార్జున రావు,ఈ.ఈ సీతారామ్,డ్యాం ఎస్పీఎఫ్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసరావు, ఏఎస్ఐ పుల్లయ్య,ఎస్పీఎఫ్ సిబ్బంది ఇతర డివిజనల్,అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బౌద్ధ వారసత్వం అద్భుతం

### ప్రపంచ శాంతికి బుద్ధుని బోధనలే మార్గం

### శ్రీలంక మంత్రి సునీల్ సేన్వి

### బుద్ధవనాన్ని సందర్శించిన 21 దేశాల ప్రతినిధులు

**నాగార్జునసాగర్ మర్చి 28 ప్రజాజ్యోతి**

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచంలో శాంతి స్థాపన అత్యంత కీలకం,గౌతమ బుద్ధుని బోధనల ద్వారానే అది సాధ్యమని శ్రీలంక బుద్ధ సేన రిలీజియస్,సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి హిణిడుమ సునీల్ సేన్వి అన్నారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రం బుద్ధవనంను సందర్శించారు. 21 దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువులు,భిక్షుణీలు మరియు విదేశీ ప్రతినిధులతో కలిసి ఆయన ప్రాజెక్టులోని విశేషాలను తిలకించారు. విదేశీ ప్రతినిధులకు బుద్ధవనం అధికారులు బౌద్ధ వారసత్వ సంపద గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ప్రాచుర్యం పొందిన బౌద్ధ కట్టడాలు ఉండడం గర్వకారణమం అందులోనూ బుద్ధవనం ప్రాజెక్టు అంతర్జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత సంతరించుకుందని,కొనియాడారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ బుద్ధ శాంతి సమావేశం





తనకు ఎంతో సంతృప్తిని అద్భుతమైన అనుభవాన్ని మిగిల్చిందని తెలిపారు,బుద్ధవనం వంటి ఆధునిక బౌద్ధ ప్రాజెక్టులు,నిర్మాణ శైలిని శ్రీలంకలో కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేకాధికారి మల్లెపల్లి లక్ష్మయ్య, బుద్ధవనం ఫౌండర్ మరియు మాజీ డీజీపీ శ్రీ ఆంజనేయ రెడ్డి,ప్రముఖ నటుడు గగన్ మాలిక్,వియత్నాం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తిక్నాథ్ టు,నవ నలంద వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్,శాసన సభ్యుడు రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం.

**నూతనకల్.. మార్చి 28 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా గ్రామానికి చెందిన శీలం మధు గౌడ్ సరస్వతి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం శనివారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని, సొంతింటి కల నెరవేరడంతో పాటు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యవతి,ఉప సర్పంచ్ మంగళపల్లి నారాయణ,మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,వార్డు సభ్యులు చిర్ర శ్రీనాథ్ గౌడ్,పసుల సుధాకర్ యాదవ్,నాయకులు జలగం యాగనందం,లింగాల వెంకన్న,పసుల వెంకన్న యాదవ్, లింగాల సత్తయ్య,లింగాల రాములు,ఇరుగు శ్రీరాములు,జలగం గౌతం, శ్రీనివాస్,ఎల్లయ్య,భిక్షం, నరసయ్య,లింగమూర్తి పాల్గొన్నారు.

# శ్రీ నవ భారత్ డిగ్రీ పీజీ కళాశాల లో తేజోత్సవ్ టు కే 2626 ఈ వెంట్

భువనగిరి,మార్చ్ 28

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ ౘ పీ.జి కళాశాల లో తేజోత్సవ్వ,కే 26 కార్యక్రమాన్ని ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహిచడం జరిగింది. ఇందులో భాగంగా సీనియర్ విద్యార్థులు జూనియర్స్ కు తమ కళాశాల యొక్క గొప్ప తనాన్ని , చరిత్రను వివరిస్తూ స్వాగతం పలికారు,అలాగే జూనియర్ విద్యార్థులు సీనియర్స్ కు వీడుకోలు,పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిదులుగా కళాశాల చైర్మెన్ డా,సుకుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై, మెరిట్,మార్కులతో పాటుగా నాలెడ్జ్ కూడా ఉన్నట్లైతే ఏదైనా సాధించ గలరని విద్యార్థులకు తెలియ జేశారు. అదే విధంగా,కళాశాల కరస్పాండెంట్ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ,విద్యారులు భవిష్యత్ లో గొప్ప స్థాయి కి చేరాలంటే కష్టం తొ కాకుండా ఇష్టం తొ చదివితే ఉన్నత స్థాయికి వెళ్లి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలను సంపాదించి పెట్టగలరని తెలియజేశారు. అలాగే డైరెక్టర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ,యువత ప్రయత్నిస్తే సాధించనిది ఏది అనేది ఉండదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్,ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ యువత ఒక లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ మార్గంలో శ్రమిస్తే జీవితంలో గొప్ప వ్యక్తులుగా స్తిరపడి వారి తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరగలరని విద్యార్థులకు తెలియజేశారు మరియు కళాశాల డైరెక్టర్ శ్రావణి రెడ్డి,మాట్లాడుతూ విద్యార్థులు చెసినా కూచిపుడి,భరత నాట్యమ్ లను కొనియాడారు అనంనం తరం,విద్యార్థులు ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో చాల గొప్పగా అలరించారు. ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్లెష్ అకాడమిక్ కోఆర్డినేటర్ రమేష్, అధ్యాపకులు పద్మ శ్రీధర్ వెంకన్న,సంతోష్, స్పందన భావిక,ధరణి,శ్రీకాంత్ శ్రవణ్,సునీల్,రఫీ ప్రసన్న మౌనిక, వెంకటేశ్ పరిపూర్ణ లైబ్రరీయన్ నరేందర్,ఫుల్ చంద్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# బులియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం..అధ్యక్షుడు సుందర వెంకటేశ్వర్లు



**కోదాడ టౌన్, మార్చి28(ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో సాయిబాబా థియేటర్ బజార్ వినాయకుని గుడి దగ్గర బులియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్థానిక అధ్యక్షుడు సుందర వెంకటేశ్వర్లు శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల సౌకర్యం నిమిత్తం చలివేంద్రం ద్వారా తాగు నీరు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి కృష్ణయ్య, ఉప్పల శ్రీనివాస రావు , ముత్తినేని సైదులు ఆరే నవీన్ నలమద సాయి , బుడిగం రాజేష్ , బరపాటి వెంకటేశ్వర్లువేమూరి రవి , వేణు, మణిదీప్ , శ్రీకాంత్ రెడ్డి, అవినాష్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ల ఐలయ్య చిత్రపటానికి పాలభిషేకం

**ఆలేరు మార్చి 28 ప్రజా జ్యోతి**

రైతుల కండల్లో సంతోషం వెలుగు చూడడానికి ఆలేరు నియోజకవర్గానికి నీళ్లు అందించడంలో నీళ్ల ఐలయ్యగా పేరుపొందిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వ్యవసాయానికి సాగు లేకుండా ఉన్నదాన్ని అపర భగీరథుడు ఎమ్మెల్యే ఐలయ్య దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం ఈ సంవత్సరం వాగును సాగు చేయడంలో వ్యవసాయానికి సరిపడా నీళ్లు అందించడంలో ముందుండి అందరికీ సహకరించడంతో రైతుల కళ్ళల్లో సంతోషం చూసారని అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ఎజాస్, ఓబిసి రాష్ట్ర మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, జైనువుద్దీన్, ఎమ్మెస్ విజయకుమార్, సాగర్ రెడ్డి, దూసరి మురళి, పోరెల సతీష్, ఆలేటి అనిల్, కౌన్సిలర్లు వానరాశి మరియమ్మ మార్క్, మల్లెల సరిత శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, జూ కంటి సంపత్, నీరజ, ఎండి సలీం, రాజశేఖర్, మల్లేష్, శివ మల్లేష్ పాల్గొన్నారు.



# విభేదాల నుంచి వైవాహిక బంధానికి కొత్త ఆరంభం

## లోక్ అదాలత్ లో ఒక్కటైన జంట

**తుంగతుర్తి, మార్చి 28, (ప్రజా జ్యోతి):**



మనస్పర్ధల తో విడిపోయి వేర్వేరు జీవితాలు గడుపుతున్న దంపతులు కుటుంబ విభేదాలతో దూరంగా ఉంటూ పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకొని కోర్టు మెట్లెక్కారు.నాగారం మండల పరిధిలోని పనిగిరి గ్రామానికి చెందిన పులిగిల్ల వీరమల్లు తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన చిలకల సరిత కు 2012 సంవత్సరంలో వివాహం జరిగింది.ఈ దంపతులకు ఒక కూతురు కూడా ఉంది. వీరి మధ్య మనస్పర్ధలు రావడంతో సరిత 2021 సంవత్సరంలో భర్తపై తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. కాగా లోక్ అదాలత్ వేదికగా జరిగిన చర్చల ద్వారా తమ మనస్పర్థలను పక్కనపెట్టి మళ్లీ కలిసే జీవిస్తామని నిర్ణయం తీసుకుంటామని జడ్జి ఎండి గౌస్ పాషా సమక్షంలో నిర్ణయం తీసుకొని ఒకటయ్యారు . 2012 లో వివాహం జరగగా కొంతకాలం సజావుగా జరిగిన వారి వైవాహిక జీవితం కొన్ని మనస్పర్ధల తో వేరువేరుగా ఉంటున్న వాళ్ళిద్దరి వాదనలు ఓపికగా విన్న న్యాయమూర్తి పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని సూచించారు. వారి మార్గదర్శకం తో దంపతులు తమ సమస్యలను పరిష్కరించుకుని, కుటుంబ బంధాలను కాపాడుకోవాలని నిర్ణయించుకొని ఒకటి కావడంతో ఇరు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎండి గౌస్ పాషా స్వయంగా ఆ దంపతులకు పూలదండలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ...కుటుంబ సమస్యలు పెద్దవిగా మారకముందే పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. దంపతులు ఒకరిని ఒకరు అర్థం చేసుకుని సహనంతో ముందుకు సాగితే కుటుంబ వ్యవస్థ బలపడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కక్షి దారులు క్షణికావేశాన్ని మరిచి ప్రతి ఒక్కరు ప్రేమ అభిమానంతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నే పర్తి జ్ఞాన సుందర్, న్యాయవాదులు కారింగుల వెంకటేశ్వర్లు, పర్వీన్ బేగం, రాజు, వేణు యాదవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ విజయ యాత్ర పోస్టల్ ఆవిష్కరణ

**ఆలేరు మార్చి 28 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు శాఖ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయాత్ర పోస్టర్ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2 సాయంత్రం ఆలేరు మార్కండేయ దేవాలయం సిల్క్ నగర్ నుండి దుర్గామాత దేవాలయం వరకు హనుమాన్ విజయ యాత్రను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క హనుమంతుని భక్తులు ఈ హనుమంతుని విజయోత్సవ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీజాన భాస్కర్ బజరంగ్దళ్ ఆలేరు కన్వీనర్ శ్రావణ్ ,మైదం భాస్కర్ ,వడ్డేమాన్ శ్రీకాంత్ ,వైకుంఠం, శ్రీధర్ ,అనిల్ ,శ్రీకాంత్, సురేష్ ,శివాజీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేదర్ ఫోటో ముద్రించాలి

**ఆలేరు మార్చి 28 ప్రజా జ్యోతి**



అంబేద్కర్ ఫోటోని కరెన్సీ నోట్లపై ముద్రించాలనీ అంబేద్కర్ ఫోటో సాధనీ సమితి జిల్లా సభ్యులు కుడుదుల సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా॥ బి ఆర్ అంబేదగర్ అని అన్నారు. 1921 లో ఇంపిరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు 1923 లో రూపాయి– దాని సమస్య పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హిల్బాన్ యంగ్ కమీషన్, సైమన్ కమిషన్, రాయల్ కమిషన్ ఇవ్వడం వల్ల నాడు నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ను ఎర్పాటు చేశారని ఆయన అన్నారు, బి ఆర్ అంబేద్కర్ లేకుంటే బ్యాంకింగ్ వ్యవస్థ ఉండేది కాదు, త్వరలో దీనిపై త్వరలో కేంద్ర ప్రభుత్వము కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు శ్రీకాంత్, పరశురాములు, బిక్షపతి, శంకర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల అభివృద్ధే దేశ అభివృద్ధి - భూక్యా రవి

చింతలపాలెం, మార్చి 28 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండలం లోని యర్రకుంట తండా అంగన్వాడీ కేంద్రంలో బేటీ బచావో – బేటీ పడావో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యర్రకుంట తండా సర్పంచ్ భూక్యా రవి మాట్లాడుతూ బాలికల అభివృద్ధి దేశ అభివృద్ధికి మూలాధారమని తెలిపారు. ప్రతి కుటుంబం ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించి, వారికి విద్య అందించి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. బాలికలు చదువులో రాణించి ఉన్నత స్థానాల్లో నిలవాలని, సమాజంలోని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ వంటి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నగ్మా, ఆశా వర్కర్ కుమారి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్... "కలలు చంపే చీకటి"

## యువత భవిష్యత్తుకు ముప్పు..తస్మాత్ జాగ్రత్త

**భూదాన్ పోచంపల్లి, మార్చి 28 (ప్రజాజ్యోతి)**



ఇటీవలి కాలంలో ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్ యువతలో వేగంగా విస్తరిస్తున్న ప్రమాదకర వ్యసనంగా మారింది. స్మార్ట్‌ఫోన్‌లు, ఇంటర్నెట్ సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో చాలా మంది యువకులు ఈ బెట్టింగ్ యాప్స్ వైపు ఆకర్షితులవుతున్నారు. మొదట వినోదం కోసం ప్రారంభమైన ఈ అలవాటు, క్రమంగా ఆర్థిక మరియు మానసిక సమస్యలకు దారితీస్తోంది. చిన్న





మొత్తాలతో ప్రారంభమైన బెట్టింగ్, గెలుపు ఆశతో పెరుగుతూ చివరకు భారీ నష్టాలకు కారణమవుతోంది. కొంతమంది యువత తమ సంపాదన మాత్రమే కాకుండా, కుటుంబ ఆర్థిక స్థితినే ప్రమాదంలో పడేస్తున్నారు. అప్పులు, వడ్డీలు పెరిగి చివరకు కుటుంబాల మధ్య విభేదాలకు దారి తీస్తున్నాయి. మానసిక ఒత్తిడి కూడా ఈ సమస్యలో కీలక అంశంగా మారింది. నష్టాలు పెరుగుతున్న కొద్దీ ఆందోళన, నిరాశ, ఒత్తిడి పెరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో యువత తీవ్రమైన నిర్ణయాలకు కూడా వెళ్తున్న ఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయి. నిపుణులు చెబుతున్నట్లుగా, ఆన్లైన్ బెట్టింగ్ ఒక వ్యసనంగా మారే ముందు దాన్ని నియంత్రించడం చాలా ముఖ్యం. యువత తమ సమయాన్ని క్రీడలు, విద్య, నైపుణ్యాల అభివృద్ధి వంటి సృజనాత్మక కార్యక్రమాలపై కేంద్రీకరించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలపై దృష్టి పెట్టడం అవసరం. ప్రభుత్వం మరియు సామాజిక సంస్థలు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆన్లైన్ బెట్టింగ్ వల్ల కలిగే ప్రమాదాలను యువతకు స్పష్టంగా తెలియజేయడం ద్వారా ఈ సమస్యను తగ్గించవచ్చు. "తాత్కాలిక గెలుపు కోసం జీవితాన్ని పణంగా పెట్టొద్దు" జాగ్రత్త యువతరమా.

# బైక్ ఢీకొన్న ఘటనలో చికిత్స పొందుతూ బాలిక మృతి

**మిర్యాలగూడ, మార్చి 28,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామంలో ఈనెల 23న జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ ఢీకొని గాయపడి చికిత్స పొందుతున్న బాలిక శుక్రవారం మృతి చెందిన సంఘటన జరిగింది. రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు కిష్టాపురం గ్రామానికి చెందిన బెజవాడ చంద్రమ్మ (60) తన మనవరాలు బెజవాడ చందన(10)తో కలిసి అద్దంకి – నార్కట్ పల్లి రహదారి దాటుతుండగా, వాడపల్లి నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న టీఎస్ 08 జే ఎన్ 0545 నెంబర్ గల మోటార్ సైకిల్ ని నడుపుతున్న వ్యక్తి అతివేగంగా జాగ్రత్తగా నడుపుతూ రోడ్డు దాటుతున్న ఇద్దరిని బలంగా ఢీకొట్టడంతో చంద్రమ్మకు కుడికాలు, చందనాకు ఎడమ కాలు విరగడంతో పాటు లోపల బలమైన గాయాలు తగిలాయి. చికిత్స నిమిత్తం మిర్యాలగూడ లోని వర్షిత హాస్పిటల్ లో చేర్పించగా, చందన పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాదులోని నీలోఫర ఆసుపత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి చనిపోయింది. ఈ సంఘటనపై అదే రోజు బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# నాంపల్లి పిహెచ్సిలో మెగా హెల్త్ క్యాంపు విజయవంతం

నాంపల్లి, మార్చి,28(ప్రజా జ్యోతి):ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు నిర్వహిస్తున్న ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 100 రోజుల ఆరోగ్య శిబిరం కార్యక్రమంలో భాగంగా శనివారం నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపును నాంపల్లి పట్టణ సర్పంచ్ నక్క చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ శిబిరం డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రాహుల్ దేవరకొండ డివిజన్, డాక్టర్ భవాని సాగర్,డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. శిబిరానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి సమగ్ర వైద్య సేవలు అందించబడ్డాయి. ఇట్టి శిబిరంలో గైనకాలజీ, జనరల్ మెడిసిన్, బాల వైద్యశాఖ, ఎముకల వైద్యం, కంటి వైద్యం ,దంత వైద్యం వంటి విభాగాలకు చెందిన వైద్యులు ప్రజలకు ప్రత్యేక సేవలు అందించారు. ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని సాగర్ మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు సేవలు చేయడానికి




మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఆరోగ్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పానగంటి నిర్మల వెంకటయ్య, వార్డు సభ్యులు, సూపర్వైజర్స్, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాచకొండలో రిజర్వాయర్ కోసం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించాలి

**సంస్థాన్ నారాయణపురం మండలానికి పూర్తిగా సాగునీరు అందించాలి**

**సిపిఐ ప్రచార జాతలో జిల్లా నాయకుడు గాలయ్య డిమాండ్**

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 28, (ప్రజాజ్యోతి) : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాచకొండ రిజర్వాయర్ కోసం స్పందించాలని సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. చర్లగూడెం తో పాటు అనుబంధ ప్రాజెక్టులను పూర్తి చేసి కృష్ణా జలాలను రప్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలోనే చర్లగూడెం ప్రాజెక్టు వద్ద లిఫ్టును ఏర్పాటు చేసి రాచకొండలో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించాలన్నారు. దీనికోసం అధికార పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టలలో రిజర్వాయర్ నిర్మాణం చేసి కృష్ణా జలాలను సరఫరా చేయాలని డిమాండ్ తో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండలంలో ప్రచార జాతను ప్రారంభించారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన చర్లగూడెం ప్రాజెక్టును పూర్తి చేయాలని మునుగోడు నియోజకవర్గంలో సాగునీటి ఇబ్బందులను




తీర్చాలని గాలయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులను రిజర్వాయర్లను పూర్తి చేసి గొలుసుకట్టు చెరువుల ద్వారా కృష్ణ నీటితో నింపాలన్నారు. అందుకోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాలలో తిరుగుతూ పాటలు మాటల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నట్లు తెలిపారు. రాచకొండ రిజర్వాయర్ సాధన కోసం సిపిఐ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. ఈ ప్రచార జాతలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కురిమిద్ద శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, ప్రజానాట్యమండలి నాయకులు జగన్, గణేష్, ఈద మల్లయ్య , ఎర్రోళ్ల లింగస్వామి, పొట్ట శంకరయ్య, మహమ్మదాబాద్, కోతలాపురం గ్రామాల సర్పంచులు ముత్యాల అంజయ్య, కొరిమిద్దె వినోద తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లా వినియోగదారుల ఫోరమ్ సంచలన తీర్పు: బాధితుడికి న్యాయం.

చౌటుప్పల్, మార్చి 28 ( ప్రజా జ్యోతి )

కొత్త వాహనం కొన్నాక సాంకేతిక లోపాలు తలెత్తితే షోరూమ్ నిర్వాహకులు బాధ్యత వహించాల్సిందేనని, వినియోగదారుల రక్షణకు న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఉమ్మడి నల్గొండ జిల్లా వినియోగదారుల ఫోరమ్ స్పష్టం చేసింది. లోపభూయిష్ట వాహనాన్ని విక్రయించి, ఆపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన చౌటుప్పల్‌లోని ఓ హీరో మోటార్స్ షోరూమ్‌కు భారీ జరిమానా విధిస్తూ శనివారం సంచలన తీర్పు వెల్లడించింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలానికి చెందిన ఒక యువకుడు స్థానిక హీరో షోరూమ్‌లో రూ. 1,03,500 వెచ్చించి కొత్త మోటార్ సైకిల్‌ను కొనుగోలు చేశాడు. అయితే, కొద్ది రోజుల్లోనే వాహనంలో తీవ్రమైన సాంకేతిక సమస్యలు తలెత్తాయి. బాధితుడు ఈ విషయాన్ని




షోరూమ్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా, వారు సమస్యను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారు. దీంతో చేసేది లేక బాధితుడు న్యాయం కోసం జిల్లా వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించాడు. బాధితుని తరఫున అడ్వకేట్ నల్ల పూర్ణచందర్ ఫోరమ్‌లో బలమైన వాదనలు వినిపించారు. షోరూమ్ వైఖరి వల్ల వినియోగదారుడు ఎదుర్కొన్న ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఆధారాలతో సహా వివరించారు. వాస్తవాలను పరిశీలించిన ఫోరమ్, షోరూమ్ నిర్వాహకుల తీరును తీవ్రంగా తప్పుబడుతూ ఈ క్రింది విధంగా ఆదేశాలు జారీ చేసింది: ?అసలు మొత్తం: వాహనం కొనుగోలు ధర రూ. 1,03,500 ను 9 శాతం వడ్డీతో కలిపి బాధితుడికి తిరిగి చెల్లించాలి. ?మానసిక వేదనకు: వినియోగదారుడు పడ్డ ఇబ్బందులకు గానూ రూ. 30,000 పరిహారం చెల్లించాలి. ?ఇతర ఖర్చులు: రవాణా ఖర్చుల నిమిత్తం మరో రూ. 10,000 అందజేయాలి తీర్పించింది.

## అంగరంగ వైభవంగా సీతారాములోరి రథోత్సవం

నాంపల్లి, మార్చి ,28(ప్రజా జ్యోతి):మండలంలోని కేతపల్లి, పసునూరు గ్రామాలలో శనివారం సీతారామాంజనేయ స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ముందుగా స్వామివారికి వేద పండితుల మంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా యజ్ఞ, హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మొక్కులు చెల్లించి, కట్న కానుకలు సమర్పించి, స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. స్థానిక ఎస్సై లింగారెడ్డి సమక్షంలో పోలీసుల బందోబస్తు నడుమ బంతి పూలతో ముస్తాబు చేసిన రథోత్సవాన్ని తాడుతో లాగారు. కోలాటం ఆటపాటలతో జాతర ఉత్సవాలు జరిగాయి. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని రథోత్సవం, పలు కార్యక్రమాలు తిలకించారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ చేపట్టారు.



# లోక్ అదాలత్‌తో సత్వర పరిష్కారం, డబ్బు, సమయం ఆదా - ఎడిజె చంద్రశేఖర్ రావు

## 285 కేసులు పరిష్కారం

మిర్యాలగూడ, మార్చి 28,( ప్రజాజ్యోతి ):

తిరిగి తిరిగి సమయం వృధా చేసుకోకుండా కోర్టుల్లో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులను లోక్ అదాలత్ లో ఫిర్యాది దారులు, కక్షిదారులు రాజీమార్గం ద్వారాపరిష్కరించుకోవాలని మిర్యాలగూడ ఐదవ అదనపు జిల్లా జడ్జి కె.వి.చంద్రశేఖర్ రావు అన్నారు. శనివారం స్థానిక కోర్థుల సముదాయ ఆవరణలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ ను ప్రారంభించిమాట్లాడుతూ దీర్ఘకాలికంగా కోర్టుల్లో ఉన్న కేసులను ఇరువర్గాలు కూర్చుని మాట్లాడుకోవాలన్నారు. ప్రతి రోజు




కోర్టుల్లో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదం కేసులో పది లక్షల పరిహారం కోసం కేసు వేసిన వ్యక్తి ఐదు లక్షలకు రాజీపడి అదనపు జిల్లా జడ్జి నుండి అవార్డు తీసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన లోక్ ఆదాలత్ లో ఐదో, అదనపు జిల్లా జడ్జి కోర్టులో ఎంవి యాక్ట్ క్రింద 4 కేసులు పరిష్కరించి రూ. 35.6లక్షలు పరిహారం చెల్లించేలా ఆదేశాలు, సబ్ కోర్టులో 2ఓఎస్ లకు రూ.6.66లక్షలు చెల్లించేలా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 18 క్రిమినల్, 8 ఎల్ఎ (ఐపిసి), ప్రథమ జూనియర్ సివిల్



జడ్జి కోర్టులో 18 క్రిమినల్, 10 సీసీ ఐపీసీ, ఆర్థిక లావాదేవీల29, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో క్రిమినల్ 18,సీసీ ఐపీసీ 10, పరిహారం 19కేసులు మొత్తం 285 కేసులు పరిష్కరించారు. అదాలత్ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి



పి.పవన్ కుమార్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. లావణ్యరాణి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ఎ.భూపతిరెడ్డి, న్యాయవాదులు ఎండి.ఇబ్రహీం, కొంక వెంకన్న, ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు ఎం. నాగభూషణరావు, జె.సోమనర్సయ్య, రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ

మిర్యాలగూడ మార్చి 28, ( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఐదు రోజుల శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామ పంచాయతీల 394 మంది వార్డు సభ్యులకు రెండు బ్యాచ్లుగా చేసి టిఓటి సతీష్, మురళీమోహన్,దుర్గయ్యలు పంచాయతీరాజ్ చట్టం, గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల బాధ్యత లపై వారికి అవగాహన కల్పించారు. 2018 పంచాయతీ రాజ్ చట్టం, గ్రామపంచాయతీ విధులు బాధ్యతలు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు బాధ్యతలు గ్రామపంచాయతీల సమావేశాలలో పారిశుధ్యం, వనమహోత్సవం, వీధి దీపాల నిర్వహణ, పన్నుల వసూళ్లు, గ్రామపంచాయతీ పనుల నిర్వహణ అభివృద్ధి ప్రణాళిక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుట మొదలగు వాటి గురించి శిక్షణ ఇచ్చారు. ముగింపులో శ్రీనివాస్ నగర్, తుంగపాడు వార్డు సభ్యులు బుచ్చిరెడ్డి, నవ్య, శ్రీనివాస్ ఐలాపురం వార్డు సభ్యులు శిక్షణ తరగతులు బాగా నిర్వహించినారని చట్టం గురించి అందరికీ అవగాహన కల్పించినారు. వార్డు సభ్యులు శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న వారికీ సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో ఎం.శేషగిరిశర్మ, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, సూపరింటెండెంట్



కర్ణాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ పాషా, కంప్యూటర్ ఆపరేటర్లు మణికంఠ పృథ్వీతేజ, చారి, మౌనిక, టైపిస్టు ఫిరోజ్ పాల్గొన్నారు.



# అధికారులే మాకు న్యాయం చేయాలి

## ఈ వృద్ధాప్యంలో మాకు దిక్కు ఎవరు అని వేడుకుంటున్న బాధితులు...



**అనంతగిరి మార్చ్ 28 (ప్రజాజ్యోతి):**

మాకు ప్రాణహానే ఉంది రక్షణ కల్పించండి అంటూ మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన కన్నేటి భాగ్యమ్మ,రామారావు వృద్ధ దంపతులు వాపోయారు. శనివారం వారి నివాసంలో పత్రిక ముఖంగా మాట్లాడుతూ గ్రామంలో సర్వే నంబర్ 101లో 1.20 గుంటల భూమిని కొనుగోలు చేశామని అట్టి భూమికి మేమే హక్కుదారుగా ఉన్నామని తెలిపారు.ఈ క్రమంలో అట్టి భూమిని అదే గ్రామానికి చెందిన తన సోదరుడు కన్నేటి నాగయ్య భూమిని ఆక్రమించి అప్పటి గ్రామ రెవిన్యూ అధికారితో అక్రమంగా తన భార్యకు పట్టా చేయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి విషయాన్ని కోర్టు ద్వారా,కలెక్టర్,తాసిల్దార్ తమ భాదను వెళ్ళబుచ్చామని అన్నారు.న్యాయబద్ధంగా భూమిపై వృద్ధ వయస్సులో పోరాడుతున్న క్రమంలో అక్రమ పట్టాదారులు మాపై దాడులకు పాల్పడి బెదిరింపులుకు గురుచేస్తున్నారని రోదించారు.ఇంట్లో ఒంటరిగా జీవనాన్ని సాగిస్తున్నామని వారి వల్ల మాకు ప్రాణహానీ ఉంటుందని వాపోయారు.కష్టపడి కూడా పెట్టుకున్న సొమ్ముతో భూమిని కొనుగోలు చేసినప్పటికీ అక్రమ మార్గంలో పట్టాను చేసుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తగు న్యాయం చేయాలని వారు మీడియా ద్వారా అధికారులను వేడుకున్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న యారగని నాగాశేషు గౌడ్:

## నిరుపేద కుటుంబానికి బియ్యం పంపిణీ



**కోదాడ రూరల్, మార్చి 28( ప్రజాజ్యోతి) :**

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో సామాజిక కార్యకర్త యారగని నాగాశేషు గౌడ్ తన ఉదారతను చాటుకున్నారు. శనివారం నాడు గ్రామానికి చెందిన ఎండి ముస్తఫా అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకున్న నాగాశేషు గౌడ్, ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచారు.తక్షణ సహాయం కింద ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా నాగాశేషు గౌడ్ మాట్లాడుతూ.,ఆపదలో ఉన్న తోటి వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తన శక్తి మేరకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. కష్టాల్లో ఉన్న నిరుపేదలకు అండగా నిలుస్తున్న నాగాశేషు గౌడ్ సేవలను గ్రామస్తులు కొనియాడారు. ఇలాంటి సేవా దృక్పథం మరెందరికో స్ఫూర్తినిస్తుందని వారు పేర్కొన్నారు.

# బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థికంగా భరోసా కల్పించిన స్నేహితులు



**అనంతగిరి మార్చి 28 (ప్రజా జ్యోతి):**

మండలంలోని త్రిపురవరం గ్రామానికి చెందిన స్నేహితుడు కొరివి సత్యనారాయణ ఆకస్మిక మరణానికి చింతిస్తూ అతని కుటుంబానికి 1996 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు.45000 రూపాయలు,75 కెజిల బియ్యం సేకరించి మిత్రుని తల్లి కొరివి ధనమ్మ కు సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగవీటి రాజశేఖర్, మామిడి నరసింహారావు సట్టు.నాగరాజు, కాసాని. ధన మూర్తి, నరసింహ చారి, ఏనుగు శ్రీను,వెంకటేశ్వర్లు, సురేష్,వర్మ,విజయ్, హాసన్,జ్యోతి, కళావతి, రవి , ఉపేందర్,అప్పిరెడ్డి, సైదేశ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ తో సత్వర పరిష్కారం, డబ్బు, సమయం ఆదా - జాడ్జి చండీశ్వరి దేవి

## 148 కేసులు పరిష్కారం



యాదగిరిగుట్ట , మార్చి 28,( ప్రజాజ్యోతి ): తిరిగి తిరిగి సమయం వృధా చేసుకోకుండా కోర్టులో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులను లోక్ అదాలత్ లో ఫిర్యాది దారులు, కక్షిదారులు రాజీమార్గం ద్వారాపరిష్కరించుకోవాలని యాదాద్రి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కె..చండీశ్వరి దేవి అన్నారు. శనివారం స్థానిక కోర్ధు హాల్ లో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ ను ప్రారంభించిమాట్లాడుతూ దీర్ఘకాలికంగా కోర్టుల్లో ఉన్న కేసులను ఇరువర్గాలు కూర్చుని మాట్లాడుకోవాలన్నారు. ప్రతి రోజు కోర్టులో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన లోక్ ఆదాలత్ లో మొత్తం..ఎస్టీసి, ట్రాఫిక్ కేసులు 51,సి.సి అడ్మిషన్ కేసులు 25, సి.సి కంప్రమేజ్ కేసులు 70,ఎం.సి 1,డివిసి 1,,మొత్తం 148 కేసులు పరిష్కారం అయ్యాయాన్నారు . బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పెంట రమేష్, ఎస్. సంతోష, న్యాయవాదులు,పీపీ. వెంకట్ అవినాష్,ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, సీఐ భాస్కర్ రెడ్డి, రాజాపేట ఎస్ ఐ లింగా రెడ్డి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాస్ పోర్ట్ మిస్సింగ్ ...

**నిడమానూరు, మార్చి 28(ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లా నిడమానూరు మండలంలోని నారమ్మగూడెం గ్రామానికి చెందిన బైరెడ్డి నాగార్జున్ రెడ్డి నారమ్మగూడెం నుంచి హాలియకు బస్సులో వెళ్లుతుండగా మార్గమధ్యలో నిడమానూరులో బస్సు దిగి కొద్ది సమయం తరువాత కవర్ చూసుకోగా పాస్ పోర్ట్ (జ7391485) నెంబర్ కలిగిన పాస్ పోర్ట్ మిస్ అయినట్లు గుర్తించారు.పాస్ పోర్ట్ దొరికిన వారు 8179201050 నెంబర్ కు సమాచారం అందించి పాస్ పోర్ట్ ఇవ్వగలరని కోరారు.





# విద్యార్థులకు భోజనం ప్లేట్స్ పంపిణీ..

**నూతనకల్.. మార్చి 28 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన నవిల ఉపేందర్ పుట్టినరోజు సందర్భంగా అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం భోజనం ప్లేట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా



అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఉపేందర్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్నం అందజేసే భోజనానికి కావలసిన ప్లేట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనంతల కళావతి, ఉపాధ్యాయులు శ్రీరామ మాధవి,యాసజ్యోతి,సామ సవేందర్ రెడ్డి,ఫౌండేషన్ సభ్యులు గుండా శరత్,ఇటికాల మహేష్ గౌడ్,వల్లపు మధుసూదన్,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**చిలుకూరు మార్చి 28:( ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలోని జగ్జీవన్ రామ్ నగర్ కాలనీ కి చెందిన కందుకూరి గురవయ్య, గత ఐదు నెలలుగా రెండు మూత్రపిండాలు చెడిపోవడం వలన మృతి చెందినారు,మృతుని భార్య కూడా చనిపోవడం జరిగినది, వాళ్లకి ఇద్దరు పిల్లలు ఒక అబ్బాయి ఒక అమ్మాయి ఉన్నారు, వాళ్లది నిరుపేద కుటుంబం ఇల్లు లేదు మరియు జీవితం మనుగడ కూడా లేదు, ఆర్థికంగా ఇబ్బందులు



పడుతున్నారు, ఆ కుటుంబం ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు,ఈ విషయం తెలుసుకున్న బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా సేవా పక్షం కో కన్వీనర్, జల్ల జనార్ధన్ రావు, వారి మిత్రుడు మెట్టు వెంకటరామిరెడ్డి, ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది, వారు మాట్లాడుతూ, ఆ కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులో ఉన్నారు, ప్రభుత్వం అండగా ఉండి కుటుంబాన్ని రక్షించాలి అని కొనియాడారు, సమాజ సేవ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలి మానవతవాదం చాటాలి, ప్రజలందరూ ఐక్యత చాటాలి అప్పుడే సమస్యలకి పరిష్కారం దొరుకుతుంది, భారతదేశం అభివృద్ధి చెందుతుంది, అని అన్నారు,ఈ కార్యక్రమంలో, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పారేల్లి మహేష్, వేపూరి సత్యరాజు, రమేష్ నాయక్, సతీష్, ఉపేందర్ గ్రామ పెద్దలు మహిళలు యువత పాల్గొన్నారు,

# విజేతకు రూ.10వేలు నగదు అందజేత

**నాంపల్లి, మార్చి,28(ప్రజా జ్యోతి):**

శ్రీరామనవమి పురస్కరించుకొని శనివారం నాంపల్లి మండలంలోని పసునూరు గ్రామంలో సీతా రామచంద్ర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథోత్సవం పై ఉన్న స్వామి వారిని భక్తులు దర్శించుకుని, ఆశీర్వాదాలు పొందారు. కట్న కానుకలు సమర్పించారు. జైశ్రీరామ్ నామములతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్ రివర్స్ తోలడం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అనిల్ విజేతగా నిలిచారు.



విజేతకు రూ.10 వేలు నగదు బహుమతి అందజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ జాతర ఉత్సవాలను, పోటీలను వీక్షించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆసక్తిగా తిలకించారు.

# ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచంలో శాంతి స్థాపన అత్యంత కీలకం

## శ్రీలంక బుద్ధ సేన రిలీజియస్, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి హిణిడుమ సునీల్ సేన్వి

**నల్గొండ మార్చి 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచంలో శాంతి స్థాపన అత్యంత కీలకమని శ్రీలంక బుద్ధ సేన రిలీజియస్, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి హిణిడుమ సునీల్ సేన్వి అన్నారు. శనివారం ఆయన తెలంగాణ రాష్ట్రంలోని, నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ వద్ద ఉన్న









బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో, ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఎంతో గుర్తింపు పొందిన, ప్రాచుర్యం పొందిన బుద్ధిష్టు మాన్యుమెంట్స్ ఉండడం, ప్రత్యేకించి బుద్ధవనం ప్రాజెక్టు ఎంతో ప్రాముఖ్యత పొందిందని అన్నారు.సమకాలీన ప్రపంచంలో శాంతి అతి ముఖ్యమన్నారు. బుద్ధిజం నుండి అనేక విషయాలను నేర్చు కోవచ్చని, శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ బుద్ధ శాంతి సమావేశం తనకు ఎంతో సంతృప్తిని, విశేష అనుభవాన్ని కలిగించిందని తెలిపారు. బుద్ధవనం లాంటి ఆధునిక బుద్ధ ప్రాజెక్టులు మరియు నమూనాలను శ్రీలంకలో కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మంత్రి పర్యటనలో 21 దేశాలకు చెందిన బౌద్ధ భిక్షువులు, బిక్షుణీలు, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం చైర్మన్ మల్లెపల్లి లక్ష్మయ్య, బుద్ధవనం ఫౌండర్ మాజీ డీజీపీ శ్రీ ఆంజనేయ రెడ్డి, నటుడు శ్రీ గగన్ మాలిక్, వియత్నాం ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ తిక్నాథ్ టు, నవ నలంద వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధార్థ్ సింగ్, శాసన సభ్యుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదం .. ఎస్ఐ నాగరాజు..

**నూతనకల్.. మార్చి 28 (ప్రజా జ్యోతి):**

పిల్లలు వాహనాలు నడపడంతో పాటు, ఎక్కువమంది వాహనాల పై ప్రయాణం చేయడం ప్రమాదకరమని ఎస్సై నాగరాజు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రయాణ సమయంలో ప్రతిఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీసు శాఖ, రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.హెల్మెట్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్ ప్రమాదం, పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదమని అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని, ద్విచక్ర వాహనంపై కూర్చునే వారు కూడా కచ్చితంగా హెల్మెట్ ధరించాలని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత హెల్మెట్ వినియోగం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ప్రతి పౌరుడు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాల పట్ల,సురక్షిత ప్రయాణం పట్ల,రహదారుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు.ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రజలకు రోడ్డు నియమాల పట్ల, జాగ్రత్తల పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తుందని ప్రజలు వాహనదారులు గమనించాలని కోరారు.వాహనదారులు వాహనాలు నిదానంగా నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం ఇంటింటికి సిపిఐ

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 28(ప్రజాజ్యోతి):సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి 10 వరకు నిర్వహించే ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి ప్రజా విరాళాలు అందించాలని ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.శనివారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లంల యాదగిరి అధ్యక్షతన జరిగిన సిపిఐ పార్టీ సూర్యాపేట,తుంగతుర్తి నియోజవర్గ స్థాయి,జిల్లా కౌన్సిల్,ప్రజా సంఘాల బాధ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల వాగ్దానాలు అమలు చేసే దాంట్లో వైఫల్యాలు జరుగుతున్నాయని వాటిని అమలు చేసే వరకు ప్రజల వెంట ఉండి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారి సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ రాష్ట్రంలో సిద్ధంగా ఉందని అన్నారు.ఇకనుంచి సూర్యాపేట జిల్లా కేంద్రంలో వార్డులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని వారన్నారు ఇంటి స్థలాలు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇండ్లు మంజూరు చేయాలని,ప్రభుత్వం భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, గుగులోతు రాజారాశీ, పెంద్ర కృష్ణ, తిరుమలగిరి మండల కార్యదర్శి కార్యదర్శి ఎస్కె ఫయాజ్, నీలా శ్రీనివాస్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జంపాల మల్లయ్య, నియోజవర్గ మహిళ సంఘం అధ్యక్షురాలు దేశ గాని హేమలత తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటలు ఎండిపోకుండా చూడాలి

## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు: కాసాల వెంకట్ రెడ్డి



**చండూరు మార్చి 28 (ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా చండూరు మండలంలో విద్యుత్ అంతరాయం మూలంగా ఏ ఒక్క రైతు పంట ఎండిపోకుండా చూడాలని బిజెపి కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి శనివారం చండూరు మండల విద్యుత్ అధికారి పల్లపు సాయి గణేష్ కు చరవాణి ద్వారా కోరారు. అనంతరం చండూరులో రైతులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య ఉందని ఇట్టి లో వోల్టేజ్ సమస్యను అధిగమించాలని,అవసరం ఉన్న చోట వ్యవసాయ కనెక్షన్ల వద్ద లోడ్ బ్యాలెన్సింగ్ పనులు చేపట్టి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేలా అధికార, సిబ్బంది నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో రైతులు కారింగు వెంకన్న,కన్నెగోని యాదయ్య,సురిగి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై భూతల దాడులు చేసే ఉద్దేశం లేదు.. అమెరికా విదేశాంగ మంత్రి..

**హైదరాబాద్,**

ఇరాన్‌పై అనుకున్న సమయం కంటే ముందే దాడులను ముగిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. మరికొన్ని వారాల్లో ఇరాన్ యుద్ధం ముగుస్తుందని తెలిపారు. ఇరాన్‌పై భూతల దాడులు చేయాల్సిన అవసరం లేకుండానే తమ లక్ష్యాలను సాధిస్తామని అన్నారు. తమ దాడులు మరో రెండు, మూడు వారాల్లో పూర్తవుతాయని, అప్పటికి టెహ్రాన్ పూర్తిగా బలహీనపడుతుందని పేర్కొన్నారు .ఫ్రాన్స్‌లో జీ-7 ప్రతినిధులతో సమావేశమైన అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రుబియో మాట్లాడారు. 'హోర్ముజ్‌లో జరిగే చమురు రవాణాపై ఇరాన్ సుంకాలు విధించకుండా నిరోధించడమే మా తక్షణ కర్తవ్యం. ఆ సుంకాల వల్ల అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. యుద్ధం ముగింపుపై చర్చల కోసం ఇరాన్ పాలకవర్గం మాకు సందేశాలు పంపింది. అయితే మేం ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు' అని రుబియో తెలిపారు.పశ్చిమాసియాలో అమెరికా తన సైనిక బలగాల మోహరింపును ఇటీవల భారీగా పెంచిన సంగతి తెలిసిందే . ఈ విషయంపై కూడా రుబియో మాట్లాడారు. 'ఇరాన్‌పై భూతల దాడులు చేయాలని మేం అనుకోవడం లేదు. కానీ, అత్యవసర పరిస్థితులు తలెత్తితే మాత్రం భూతల దాడులకు దిగక తప్పదు. అందుకే అమెరికా దళాలు ఇరాన్ చుట్టూ మోహరిస్తున్నాయి' అని రుబియో స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో మైనింగ్ అంశంపై వాడివేడి చర్చ...

## హరీశ్ రావు సంచలన ఆరోపణలు

**హైదరాబాద్,**

తెలంగాణ అసెంబ్లీలో మైనింగ్ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు... రక్షకుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది' అని విమర్శించారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్స్ట్రక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని మాజీ మంత్రి తెలిపారు. అనుమతులు లేని క్రషర్‌ను మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మైనింగ్ శాఖ లేఖ రాసినా ఎలాంటి చర్యలు లేవని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు.ఒక క్రషర్ కంపెనీ వల్ల కాలుష్యం పెరుగుతోందని ట్వీట్ పెట్టానని.. ఈ ట్వీట్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారని సభలో హరీశ్ తెలిపారు. 'విచారణ జరిపిస్తారని అన్నారు మంచిదే. పొంగులేటి మంత్రిగా ఉన్నప్పుడు విచారణ జరపడం పద్ధతి కాదు. మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేసిన తర్వాత విచారణ జరిపించాలి' అని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. 'నాకు పొంగులేటి మంచి మిత్రుడు. ఆయన, నేను కలిసి పనిచేశాం. నాకు వ్యక్తిగత ఉద్దేశాలు లేవు. గతంలో మేం తప్పులు చేశాం కాబట్టి మీరు తప్పులు చేస్తామనడం మంచిది కాదు. ఓబుళాపురం మైన్స్‌పై కూడా సభలో చర్చ జరిగింది. ఓబుళాపురం మైన్స్ విషయంలో హౌస్ కమిటీ వేశారు. ఆరోపణలు చేసిన నాగం జనార్ధన్ రెడ్డిని హౌస్ కమిటీకి హెడ్‌గా పెట్టారు. తప్పు చేయకపోతే హౌస్ కమిటీ వేయండి. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించండి' అంటూ హరీశ్ రావు పట్టుబట్టారు.

### మంత్రి శ్రీధర్ బాబు సీరియస్

హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. హరీశ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. 'విచారణ కోరారు... జరిపిస్తామని అన్నాం.. ఇంకా ఏంటి. మంత్రి పేరు ఎలా తీసుకుంటారు. హరీశ్ రావు చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి. మంత్రి ఎందుకు రాజీనామా చేయాలి. అడ్డగోలు ఆరోపణలు సరికాదు. హరీశ్ మాటలు రికార్డ్ నుంచి తొలగించాలి' అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

### మంత్రి పొంగులేటిని టార్గెట్ చేస్తున్నారు: సీతక్క

హరీష్ రావు అసలు ఉద్దేశం ఏంటో చెప్పాలని మంత్రి సీతక్క అన్నారు. కేసీఆర్ హయాంలో 40 క్రషర్లకు పర్మిషన్ ఇచ్చారని గుర్తుచేశారు. కావాలని మంత్రి పొంగులేటిని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా మంత్రుల పేర్లు తీస్తున్నారన్నారు. పదేళ్ల అక్రమాలపై విచారణ చేయాలని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పదేళ్లు జరిగిన మైనింగ్‌పై విచారణ జరిపిద్దామన్నారు. పదేళ్ల అడ్డగోలుగా ఇసుక దోపిడి చేశారని ఆరోపించారు. తప్పు చేసిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. హరీశ్ రావు కోరినట్లు హౌస్ కమిటీ అడగడం సరికాదని.. విచారణ జరిపి తామే చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. సాండ్ మాఫియాలో దళితులను కొట్టినప్పుడు ఎందుకు హౌస్ కమిటీ వేయలేదని వివేక్ ప్రశ్నించారు.

### హరీశ్ నీ వ్యాఖ్యలు వెనక్కి తీసుకో: మంత్రి శ్రీధర్

వెంటనే మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. క్రషన్ కంపెనీకి సంబంధించి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారని.. కానీ బీఆర్ఎస్ వెనక్కి పోతోందన్నారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డిపై వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆ కంపెనీలో మంత్రి డైరెక్టర్ కాదని.. చైర్మన్ కాదని.. ఆ కంపెనీతో మంత్రికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వారి కుటుంబ సభ్యులకు వ్యాపారం ఉంటే తప్పా అని ప్రశ్నిస్తూ.. ఆ కంపెనీ తప్పు చేస్తే చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

### తప్పయితే ఉరిశిక్ష వేయండి.. హరీశ్ సవాల్

ఈ క్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు సభలో సంచలన కామెంట్స్ చేశారు. తన వ్యాఖ్యలు తప్పయితే ఉరిశిక్ష వేయాలని సవాల్ విసిరారు. వ్యాపారం చేయడం తప్పు కాదని... కానీ మైనింగ్ లైసెన్స్ లేకుండా క్రషర్ నడపడం తప్పన్నారు.